
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, ఫిబ్రవరి 2, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇరాన్‌లో భూకంపం..

ఆదివారం దక్షిణ ఇరాన్‌లోని కొన్ని ప్రాంతాలలో భూకంపం సంభవించింది. అక్కడి స్థానిక కాలమానం ప్రకారం ఉదయం కొన్ని ప్రాంతాలలో భూమి కంపించినట్లు జియోలాజికల్ సర్వే అథారిటీ తెలిపింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైనట్లు పేర్కొంది. అయితే దీనివల్ల ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. కొన్నిచోట్ల భవనాలకు పగుళ్లు రావడం మినహా ఎటువంటి ఆస్తి నష్టం జరగలేదని మెహర్, బిద్ధన్ అఖండ్ ప్రాంతాలలోని భవనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని అక్కడి అధికారులు పేర్కొన్నారు. భూకంపం రావడంతో ప్రజలు పెద్దఎత్తున బాహ్య ప్రదేశాలకు పరుగులు తీశారని తెలిపారు. అంతే కాకుండా ఖతార్‌లోనూ యూఏఈలోనూ స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చినట్లు ఆ దేశాలు ప్రకటించాయి. అయితే దానివల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదని పేర్కొన్నాయి. అయితే భూకంప తీవ్రత ఎలా ఉందనే అంశం అధికారులు పరిశీలిస్తున్నారు.




# భవిష్యత్ వృద్ధే లక్ష్యంగా..

**ఆర్భాటాలకు దూరంగా నిర్మాణాత్మక పెట్టుబడులు**

- తయారీ రంగం, ఉపాధి సృష్టిపై స్పష్టమైన దృష్టి
- మౌలిక సదుపాయాలకు రికార్డు స్థాయి మూలధన వ్యయం
- పన్ను శ్లాబుల్లో స్థిరత్వం.. రక్షణకు భారీ ప్రాధాన్యం
- సంస్కరణల ప్రయాణాన్ని వేగవంతం చేస్తామన్న కేంద్రం

₹

అంతర్జాతీయంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితులు పెరుగుతున్న తరుణంలోనూ దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరమైన వృద్ధి మార్గంలో ముందుకు నడిపించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను రూపొందించింది. స్వల్పకాలిక ఆకర్షణలకు కాకుండా దీర్ఘకాలిక అభివృద్ధే లక్ష్యంగా రూపుదిద్దుకున్న ఈ బడ్జెట్‌లో తయారీ రంగ స్వావలంబన, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. స్వాతంత్ర్యం అనంతరం వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పానికి అనుగుణంగా ఈ ఆర్థిక ప్రణాళికను ప్రభుత్వం పార్లమెంట్ ముందుంచింది.



మొత్తం రూ.53.47 లక్షల కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి భారీ కేటాయింపులు చేశారు. తయారీ, ఔషధాలు, సెమీకండక్టర్లు వంటి కీలక రంగాల్లో ఉత్పాదకత పెంపు ద్వారా ఉద్యోగ అవకాశాలను విస్తరించాలన్న లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శ్లాబుల్లో ఎలాంటి మార్పులు చేయకపోయినా, కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025ను ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు.

### ఉపాధి కేంద్రంగా ఆర్థిక ప్రణాళిక

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదోసారి వరుసగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఈసారి మరో ప్రత్యేకత. విత్త నియంత్రణకు కట్టుబడి ఉండేలా పద్దును రూపొందించిన ఆమె, ఉపాధి కల్పనతో పాటు ఉత్పాదకత పెంపునే ప్రధాన అక్షంగా చేసుకున్నారు. పర్యాటకం, రక్షణ ఉత్పత్తులు, ఔషధ పరిశ్రమల ద్వారా దేశాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలను ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులు దెబ్బతింటున్న పరిస్థితుల్లో స్వదేశీ తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవడం అత్యవసరమని బడ్జెట్ స్పష్టం చేసింది.

### తయారీ రంగానికి ఊతం

ఔషధాలు, సెమీకండక్టర్లు, అరుదైన ఖనిజాలు, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్, జౌళి, క్రీడా సామగ్రి వంటి రంగాల్లో దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్రం ప్రత్యేక కార్యాచరణను ప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ సాధిస్తున్న పురోగతిని దృష్టిలో ఉంచుకొని ఈ రంగానికి కేటాయింపులను రెట్టింపు చేస్తూ రూ.40 వేల కోట్లను వెచ్చించనున్నట్లు తెలిపింది. ఐఫోన్ వంటి హైఎండ్ ఉత్పత్తులు దేశంలో తయారవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.

### రవాణా, మౌలిక వసతులకు పెద్దపీట

రైల్వే రంగానికి ఈసారి కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైల్వే కారిడార్ల నిర్మాణానికి కేంద్రం సంకల్పం ప్రకటించింది. సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచేలా ప్రత్యేక కారిడార్లను అభివృద్ధి చేయనున్నారు. అలాగే 'వీబీజీ రామ్ జీ' పథకానికి దాదాపు రూ.95 వేల కోట్లను కేటాయిస్తూ వ్యవసాయ అనుబంధ రంగాలకు ఊతమిచ్చారు. డేటా సెంటర్ సేవల రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు దీర్ఘకాలిక పన్ను రాయితీలు కూడా ప్రకటించారు.

### భద్రత, సామాజిక రంగాలపై దృష్టి

దేశ రక్షణ వ్యవస్థ ఆధునికీకరణకు ప్రాధాన్యమిస్తూ రక్షణ రంగానికి కేటాయింపులను ఈసారి 15 శాతం మేర పెంచారు. మహిళల అభివృద్ధి కోసం స్టెమ్ విద్యలో మౌలిక సదుపాయాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. బయోఫార్మా రంగంలో భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు రాబోయే ఐదేళ్లలో భారీ పెట్టుబడులు పెట్టనున్నారు. క్యాన్సర్ ఔషధాలపై దిగుమతి సుంకాల తొలగింపు రోగులకు ఊరటనిచ్చే నిర్ణయంగా మారింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న రాష్ట్రాలు ఉన్నప్పటికీ, ఈ బడ్జెట్‌లో ప్రజాప్రియ హామీలకు కేంద్రం

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణకు హైస్పీడ్ రైళ్లు..

**లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



తెలంగాణకు 3 హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్రకటించింది. దేశంలో కొత్తగా 7 నగరాల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రకటించగా పుణె- హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు,

(మిగతా 2వ పేజీలో)



## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్.. వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

- నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

# సిట్ విచారణలో మాజీ సీఎం కేసీఆర్

- నాలుగున్నర గంటలపాటు కేసీఆర్ వాంగ్మూలం
- నందినగర్ నివాసంలోనే విచారణ ప్రక్రియ
- ఆరుగురు సీనియర్ అధికారులతో ప్రశ్నల వర్షం
- ట్యాపింగ్ ఆరోపణలపై కీలక అంశాలపై దృష్టి
- విచారణ అనంతరం ఎర్రవల్లికి కేసీఆర్ ప్రయాణం
- భవిష్యత్ దర్యాప్తుపై సిట్‌లో చర్చలు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆదివారం కీలక అడుగు వేసింది. ఈ కేసులో భాగంగా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును సిట్ అధికారులు నందినగర్‌లోని ఆయన నివాసంలో ప్రశ్నించారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన విచారణ సుమారు నాలుగున్నర గంటలపాటు కొనసాగింది. ఈ సందర్భంగా కేసుతో సంబంధం ఉన్న పలు కీలక అంశాలపై కేసీఆర్ నుంచి వివరాలు సేకరించినట్లు తెలిసింది. ఈ విచారణ కోసం మొత్తం 15 మంది సభ్యులతో కూడిన సిట్ బృందం కేసీఆర్ నివాసానికి చేరుకుంది. ఇంటి రెండో అంతస్తులోని ప్రత్యేక గదిలో నగర సంయుక్త పోలీస్ కమిషనర్

(మిగతా 2వ పేజీలో)



## కేంద్రానికి తెలంగాణ కనిపించలేదా?

- బడ్జెట్‌లో హైదరాబాద్‌కు ఎందుకు నిర్లక్ష్యం
- రాష్ట్రానికి కేటాయింపులు లేకపోవడం తీవ్ర అన్యాయం
- అన్ని రంగాల్లో తెలంగాణను పక్కన పెట్టారు
- రాజకీయాలకతీతంగా ఎంపీలు పోరాడాలి
- కేసీఆర్ విచారణ చట్టప్రకారమే : భట్టి స్పష్టం
- ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదని వెల్లడి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బడ్జెట్ రూపకల్పన సమయంలో కేంద్రానికి తెలంగాణ గుర్తుకురాలేదా అంటూ ప్రశ్నించారు. అంతర్జాతీయంగా పోటీపడే స్థాయిలో మౌలిక వసతులు, మానవ వనరులు కలిగిన హైదరాబాద్‌ను పూర్తిగా విస్మరించడం వెనుక కారణం ఏమిటని నిలదీశారు. ఆదివారం ప్రజాభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు గణనీయమైన కేటాయింపులు ఉంటాయని ఆశించామని, కానీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను, ఇతర మంత్రులు, ఎంపీలతో కలిసి పలుమార్లు ప్రధాని, ఆర్థిక మంత్రిని కలిసి విజ్ఞప్తులు చేసినా ఆశించిన ఫలితం దక్కలేదని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. 'హైదరాబాద్ ప్రపంచ ఫార్మా రంగానికి కేంద్రబిందువుగా

(మిగతా 2వ పేజీలో)

## ఎక్సైజ్ సిబ్బంది భద్రతకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు

- మాదకద్రవ్యాల మూలాలపై ఉక్కుపాదం మోపుతాం : మంత్రి జూపల్లి హెచ్చరిక
- గాంధీ ఆస్పత్రి మార్చురీలో కానిస్టేబుల్ సౌమ్యకు ప్రభుత్వ నివాళులు
- కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, ఉద్యోగ భరోసా, పూర్తి వేతనం



వాయిస్ టుడే

సోమవారం, ఫిబ్రవరి 2, 2026

# భవిష్యత్ వృద్ధే లక్ష్యంగా..

దూరంగా నిలిచింది. మూలధన వ్యయానికి మునుపెన్నడూ లేనంతగా రూ.12.22 లక్షల కోట్లను కేటాయిస్తూ భవిష్యత్ వృద్ధికి పునాది వేసింది. వృద్ధి వేగం, సామాజిక సమగ్రత, ఆర్థిక స్థిరత్వం అనే మూడు స్తంభాలపై ఈ బడ్జెట్‌ను నిర్మించినట్లు కేంద్రం స్పష్టం చేసింది. దీర్ఘకాలిక అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆర్థిక దిశకు ఇది స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది.

**ఎంఎస్ఎంఈకి రూ.10వేల కోట్ల ఫండ్**

దేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ ఎంఈ) ఛాంపియన్లుగా ఎదగడానికి సహకరించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రూ.10,000 కోట్లతో డెడికేటెడ్ ఫండ్‌ను తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. నూతన ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఉత్పాదకత పెంచడం, వృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సమగ్ర ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. మన కర్తవ్యం నెరవేర్చుకో వడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగం ఇలాగే కొనసాగుతుందని స్పష్టంచేశారు. మనకు మూ డు కర్తవ్యాలు ఉన్నట్లు చెప్పారు. అవి.. వేగవంతమైన, సుస్థిరాభివృద్ధి, ఆకాంక్షలు నెరవేర్చు కోవడంసామర్థ్యాలు పెంచుకోవడం, సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని వివరించారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎస్ఈలు ఛాంపియ న్లుగా మారాలన్నది ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గ్రోత్ ఇంజన్ కు ఎంఎస్ఎంఈలు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఆయా కంపెనీలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అందుకోసం రూ.10,000 కోట్లతో ప్రత్యేక నిధిని ప్రతిపాదించారు. పొరుగు దేశాలైన చైనా, పాకిస్తాన్ ల నుంచి ఎదురవుతున్న సవాళ్ల దృష్ట్యా మిలటరీ ఆధునీకరణపై కేంద్రం ఫోకస్ పెంచింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో రక్షణ రంగానికి సింహ భాగం కేటాయించింది. ముఖ్యంగా మూలధన వ్యయంలో భారీ పెరుగుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఏకంగా లక్ష కోట్లకు పైగానే కేటాయింపులు జరిపింది. 202526లో రూ.6.81 లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి రికార్డు స్థాయిలో రూ.7,84,678 కోట్లు ప్రకటించింది. ప్రస్తుత ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 15 శాతం అధికంగా కేటాయింపులు జరిపింది. పాకిస్తాన్ పై 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో అత్యాధునిక యుద్ధరీతులపై కేంద్రం దృష్టి పెట్టింది. కొత్త ఆ యుధాలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, యుద్ధనౌకలు, మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోళ్లు లక్ష్యంగా మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం రూ.2,19,306 కోట్లు కేటాయించింది.

**వికసిత్ భారత్‌కు రోడ్‌మ్యాప్: ప్రధాని మోదీ**

ఆదివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ బారత్‌కు



రోడ్‌మ్యా ప్ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నా రు. "ఇదొక విశిష్టమైన, ప్రతిష్ఠాత్మకమైన బడ్జెట్. ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేసే బడ్జెట్. ప్రపంచ వేదికపై మనదేశ ప్రతిష్ట మరింత పెరగడం ఖాయం. అద్భుత అవకాశాలకు ఈ బడ్జెట్ ఒక రహదారి. వికసిత్ భారత్2047కు బలమైన పునాదిగా నిలుస్తుంది. దేశం ప్రయాణిస్తున్న సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌కు నూతన వేగం, నూతన శక్తి లభించడం తథ్యం. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి రోడ్‌మ్యాప్‌గా తోడ్పడుతుంది. దేశ ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను కచ్చితంగా తీరుస్తుంది. మన పరిశ్రమలు లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు. ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 202627 సంవత్సరానికి గాను బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదిసార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థిక మంత్రిగా రికార్డు సృష్టించారు.

# సిట్ విచారణలో మాజీ సీఎం కేసీఆర్

ఎస్.ఎం. విజయ్‌కుమార్ నేతృత్వంలో ప్రశ్నలు సాగాయి. కేసు దర్యాప్తు అధికారి జూబ్లీహిల్స్ ఏసీపీ పి. వెంకటగిరితో పాటు ఐపీఎస్ అధికారి నారాయణరెడ్డి, నాన్ కేడర్ ఎస్పీ ఎం. రవీందర్‌రెడ్డి, అదనపు ఎస్పీ కేఎస్ రావు, ఏసీపీ సీహెచ్ శ్రీధర్ విచారణలో పాల్గొన్నారు.

**ఆధారాలతో కూడిన విచారణ**

సిట్ అధికారులు విచారణకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన పత్రాలు, డిజిటల్ పరికరాలు, నిందితులుసాక్షుల వాంగ్మూలాల వివరాలతో కూడిన ఫైళ్లను తమ వెంట తీసుకువచ్చారు. ఈ డాక్యుమెంట్లన్నింటినీ రెండు ట్రంక్ పెట్టెల్లో ఉంచి విచారణకు వినియోగించారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన అనంతరం అవన్నీ తిరిగి సిట్ బృందం తమతో తీసుకెళ్లింది. విచారణ అనంతరం అధికారులు బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకొని సిట్ చీఫ్, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌తో సమావేశమయ్యారు. కేసీఆర్ వాంగ్మూలం, విచారణలో వచ్చిన అంశాలు, తదుపరి కార్యాచరణపై అక్కడ విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.

**ప్రశ్నావళి సిద్ధం చేసిన సిట్**

గత వారం రోజులుగా సిట్ కేసీఆర్‌కు రెండుసార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటి నోటీసుకు స్పందిస్తూ ఆయన విచారణకు కొంత గడువు కోరడంతో పాటు ఎర్రవల్లిలో విచారణ జరపాలని అభ్యర్థించారు. దీనిని సిట్ తిరస్కరించి నందినగర్‌లో హాజరుకావాలని స్పష్టం చేసింది. శనివారం కేసీఆర్ నందినగర్‌లో విచారణకు సిద్ధమని ప్రకటించడంతో సిట్ అధికారులు తక్షణమే ప్రశ్నావళిని సిద్ధం చేశారు. ఈ అనూహ్య పరిణామంతో శనివారం రాత్రి అంతా సిట్ బృందం ప్రశ్నల రూపకల్పనలో నిమగ్నమైందని సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు నియామకాలు, పదవీ విరమణ అనంతరం ఇచ్చిన పొడిగింపులు వంటి అంశాలపై ప్రధానంగా ప్రశ్నించారు. అదేవిధంగా అప్పట్లో కొందరు అధికారులు ప్రగతి భవన్‌కు తరచూ వెళ్లిన అంశం, ఫోన్ ట్యాపింగ్‌కు ఎంపిక చేసిన నంబర్లు, బీఆర్ఎస్ నేతలు మరియు వ్యాపారవేత్తల ఫోన్లపై నిఘా, పార్టీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల అంశం వంటి విషయాలపై వివరాలు అడిగినట్లు తెలిసింది.



**భద్రత, గోప్యత కట్టుదిట్టం**

విచారణ సమయంలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. నందినగర్ పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ జరుగుతున్న గదిలోకి ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. న్యాయవాదుల హాజరుకూ అవకాశం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఒక్కరినే ఉంచి ప్రశ్నలు సంధించారు. మొత్తం విచారణ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయడంతో పాటు కేసీఆర్ వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేశారు. విచారణ పూర్తైన అనంతరం రాత్రి 10 గంటల ప్రాంతంలో కేసీఆర్ నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లికి బయలుదేరారు. ఆయన కాన్వాయ్‌కు పోలీసులు బందోబస్తు కల్పించారు. సిట్ విచారణతో ఫోన్ ట్యాపింగ్ కేసు మరో కీలక దశకు చేరినట్లు రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్.. వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు. అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు.

## కేంద్రానికి తెలంగాణ కనిపించలేదా?

నిలుస్తోంది. కోవిడ్ సమయంలో ప్రధాని స్వయంగా ప్రశంసించిన భారత్ బయోటెక్ సంస్థ ఇక్కడే ఉంది. అయినప్పటికీ బయోఫార్మా రంగ కేటాయింపుల్లో తెలంగాణకు చోటు లేకపోవడం ఆశ్చర్యకరం. ఎలక్ట్రానిక్స్ రంగానికి వేల కోట్ల రూపాయలు ప్రకటించి, ఈసీఐఎల్ వంటి ప్రముఖ సంస్థలున్న హైదరాబాద్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం నిరుత్సాహపరిచింది' అని విమర్శించారు.

**హైదరాబాద్‌ను పక్కన పెట్టిన కేంద్రం**

హైదరాబాద్ అంటే ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్ అనే పేరును కేంద్రం చెరిపేయాలని చూస్తోందని భట్టి ఆరోపించారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆరెంజ్ ఎకానమీఆడియో, వీడియో, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి సామర్థ్యం ఉన్నప్పటికీ, కేంద్రం ఉద్దేశపూర్వకంగా ఆ అవకాశాలను ముంబైకి తరలించిందన్నారు. మెడికల్ టూరిజంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణను విస్మరించి, ఇతర రాష్ట్రాల్లో రీజినల్ మెడికల్ హబ్‌లు ఏర్పాటు చేయడం ఏ న్యాయసూత్రం ప్రకారమని ప్రశ్నించారు. అన్ని రంగాల్లోనూ హైదరాబాద్‌ను పక్కన పెట్టి బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించారని విమర్శించారు.

**నిధులపై ఆశలు వృథా**

హైదరాబాద్ నగరాభివృద్ధికి అత్యంత కీలకమైన మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ వంటి ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయిస్తారని భావించామని, కానీ ఒక్క పథకానికీ కేటాయింపులు లేకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని భట్టి చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు అంశంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీపరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రధాని వద్దకు వెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రామప్ప ఆలయం, మన్ననూరు, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లు వంటి పర్యాటక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలను పర్యాటక ప్యాకేజీలో చేర్చకపోవడం కూడా అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం ద్వారా గ్రామీణ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమంపై బడ్జెట్ మౌనం పాటించడం సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్రానికి ఒక విధానం, రాష్ట్రానికి మరో విధానమా అంటూ భట్టి ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎన్నికైన ఎంపీలు పార్టీ భేదాలు పక్కనబెట్టి, రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చాలని కోరారు.

**విచారణ చట్టబద్ధంగానే**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సిట్ విచారించడంపై భట్టి స్పందించారు. కేసీఆర్‌పై ప్రభుత్వానికి ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని, విచారణ పూర్తిగా అధికారికంగా, చట్ట పరిధిలోనే జరుగుతోందని స్పష్టం చేశారు. పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశ భద్రత, ఉగ్రవాద నియంత్రణ కోసం వినియోగించాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను వ్యక్తుల వ్యక్తిగత జీవితాలపై వాడటం సరికాదని వ్యాఖ్యానించారు. విచారణ ఎవరి ఇష్టానుసారం జరగదని, నిబంధనల ప్రకారమే కొనసాగుతుందని భట్టి వెల్లడించారు.



## ఎక్సైజ్ సిబ్బంది భద్రతకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు

**మాదకద్రవ్యాల ముఠాలపై ఉక్కుపాదం మోపుతాం : మంత్రి జూపల్లి**

**గాంధీ ఆస్పత్రి మార్చురీలో కానిస్టేబుల్ సౌమ్యకు ప్రభుత్వ నివాళులు**

**కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, ఉద్యోగ భరోసా, పూర్తి వేతనం**

హైదరాబాద్: ఎక్సైజ్ శాఖ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చూపే శక్తులకు ఎలాంటి ఉపశమనం ఉండదని, శాఖ ఉద్యోగుల జోలికి వస్తే చట్టం తన పూర్తి బలాన్ని చూపుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించి ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు ఆదివారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి మార్చురీలో ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాలపై ఇకపై మరింత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని, అవసరమైతే ఎక్సైజ్ పోలీసులకు ఆయుధాలు అందించే అంశాన్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని తెలిపారు. ఈ విషయంపై త్వరలో స్పష్టమైన, సమతుల్యమైన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సౌమ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె చూపిన వృత్తి నిబద్ధత, సాహసం, బాధ్యతా భావం చరిత్రలో నిలిచిపోతాయని మంత్రి అన్నారు. ఆమె త్యాగం ఎక్సైజ్ శాఖతో పాటు మొత్తం పోలీసు వ్యవస్థకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సౌమ్య కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం అందిస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. అంతేకాకుండా, సౌమ్య పదవీ విరమణ వయస్సు వరకు ఆమెకు రావాల్సిన పూర్తి వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం బాధిత కుటుంబానికి కొంత భరోసా ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనాన్ని సౌమ్య కుటుంబానికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ఆమె పార్థివ దేహాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించారు. నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో సౌమ్య అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ డీజీ షానవాజ్ ఖాసీం, ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ యాసిన్ ఖురేషీ, పలువురు డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, ఉద్యోగ సంఘ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి జూపల్లి అంత్యక్రియలకు హాజరై చివరి నివాళులు అర్పించారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు.

## తెలంగాణకు హైస్పీడ్ రైళ్లు..

హైదరాబాద్ : హైదరాబాద్–చెన్నై కారిడార్లు తెలంగాణ మీదుగా వెళ్లనున్నాయి. వీటితో పాటు ముంబయి–పుణె, ఢిల్లీ– వారణాసి, వారణాసి–సిలిగుడి, చెన్నై–బెంగళూరు మధ్య కూడా కొత్త కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రకటించారు. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం రూ.11.2 లక్షల కోట్లు కేటాయించగా ఈసారి స్వల్పంగా పెంచారు. వీటి ద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుందని అన్నారు. సుదూర ప్రయాణాల విషయంలో పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థగా ఈ కారిడార్లు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవి ప్రయాణ సమయాన్ని కుదిస్తాయని, రహదారి మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గిస్తాయని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు నోటీసులు... 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' కాదని, 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్' అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు ఇక్కడ అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, సీఎం కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటోందని, "సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్" అన్నట్లుగా వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో పరాకాష్ఠ అని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్రను సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు చట్టబద్ధం కానప్పటికీ, అనుసరించిన విధానం రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ.. కేసీఆర్ ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా, భారత పౌరుడిగా దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని హరీశ్ రావు స్పష్టం చేశారు. అయినప్పటికీ పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని, గజ్వేల్ నుంచి హైదరాబాద్ వరకు వేలాది మందిని మోహరించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రైతుల కష్టాలు, యువత ఉద్యోగాలు, పింఛన్ల పెంపు వంటి అంశాలను గాలికొదిలి, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు.

# బీసీలను "ఇతరులు"గా ముద్ర వేయాలనే రాజకీయ కుట్ర

## సామాజిక న్యాయం జరిగే వరకూ ఉద్యమం

### బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి



హైదరాబాద్, ఫిబ్రవరి 01: వాయిస్ టుడే: సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం, సమాన వాటా కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి అన్నారు. బీసీలను "ఇతరులు"గా ముద్ర వేసే రాజకీయ కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని, ఇది సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే చర్యగా బీసీ సంఘాలు, కుల సంఘాలు, పలువురు మేధావులు తీవ్రంగా ఖండించారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.

ఈ సమావేశంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వెంటనే జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చేంతవరకూ ఈ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. బీసీలను రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో అణిచివేసేలా రూపొందుతున్న ఈ కుట్రను బీసీ సమాజం ఏ మాత్రం సహించదని హెచ్చరించారు. భారత్‌లో తొలిసారిగా బ్రిటిష్ పాలనలో 1931లో కులగణన జరిగిందని, అప్పట్లో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారనే లెక్కలు సేకరించారని ఆయన గుర్తు చేశారు. అయితే ఆ లెక్కల్లో ప్రస్తుత పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రాంతాల జనాభా కూడా కలిసే ఉండటంతో, నేటి భారతదేశానికి అవి కాలం చెల్లినవని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వమూ కులాల వారీగా జనాభాను లెక్కించలేదని, 1941 తర్వాత కులగణనను పూర్తిగా ఆపేశారని విమర్శించారు. చాలా రాష్ట్రాల్లో బీసీ కులాలపై అధికారిక డేటా అసలే లేదని, జంతువుల లెక్కలు ఉన్నా... బీసీల లెక్కలు లేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం జనగణన--2027కు సంబంధించి జారీ చేసిన ఇంటి లెక్కింపు నోటిఫికేషన్‌లో ఓబీసీ కాలమ్ లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. ఇంటి నిర్మాణం ఏ పదార్థంతో ఉందో, ఎన్ని గదులు ఉన్నాయో, టీవీ, మొబైల్, ఇంటర్నెట్ ఉన్నాయో వంటి సూక్ష్మ విషయాల వరకూ ప్రభుత్వం ప్రశ్నిస్తోందని, కానీ దేశంలో అతిపెద్ద వర్గమైన బీసీలపై మాత్రం స్పష్టమైన కుల ప్రశ్నలను తప్పించుకుంటోందని ఆరోపించారు.

ఇది బీసీలను "ఇతరులు"గా ముద్ర వేసే కుట్రే కాకుండా, సామాజిక న్యాయంపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. కులగణన లేకపోవడం వల్ల బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు శాస్త్రీయంగా అమలు కావడం లేదని ఆయన తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి రాజ్యాంగం, జ్యోతిరావు ఫులే గారి సామాజిక సంస్కరణలే తెలంగాణ బీసీ సమాజానికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని, అవే సమానత్వం కోసం పోరాడే శక్తిని అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు గుడా ఐలయ్య గౌడ్, రవిశంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## మేడారం మహాజాతరలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 01: వాయిస్ టుడే: ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం మహాజాతర సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆ సంస్థ జాతీయ కార్యదర్శి సి.హెచ్. సాగర్, ములుగు జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నివారణ కోసం జ్యూట్, క్లాత్ బ్యాగుల పంపిణీని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భద్ర ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారని తెలిపారు. భారత రాజ్యాంగంలో గుర్తింపు పొందిన 22 భాషలలో "మేడారాన్ని కాపాడుకుందాం" అని రూపొందించిన ప్రత్యేక క్లాత్ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ, భక్తులకు ప్లాస్టిక్ అనర్థాలను వివరిస్తూ జ్యూట్, క్లాత్ సంచులను పంపిణీ చేసినట్లు వారు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ, మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి వీరు చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రులు పేర్కొన్నారని చెప్పారు. 22 భాషలలో పర్యావరణ సందేశాన్ని ఇవ్వడం ద్వారా జాతీయ స్థాయిలో మేడారం విశిష్టతను చాటుతున్నారని, అంతే కాకుండా మనమందరం ఈ వనదేవతలను, ప్రకృతిని కాపాడుకుంటే భవిష్యత్తులో మేడారం 'ప్రపంచ వారసత్వ సాంస్కృతిక పండుగ'గా గుర్తింపు పొందుతుందని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు యువరాజ్, జాతీయ యువజన కార్యదర్శి సుమెర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు భరత్, అఖిల్, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొని గద్దెల ప్రాంగణంలో 22 భాషలతో కూడిన క్లాత్ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ "సేవ్ మేడారం - క్లీన్ మేడారం" నినాదాలతో భక్తులను చైతన్యవంతులను చేశారని వారు వెల్లడించారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం



హైదరాబాద్, ఫిబ్రవరి 01: వాయిస్ టుడే: జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నారాయణగూడ లోని జివిఆర్ కరాటే అకాడమీ లో జరిగిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుర్హాన్ అలీ అడిషనల్ డీసీపీ పిటిసి అంబర్పేట్ చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో బుర్హాన్ అలీ గారు మాట్లాడుతూ.. కరాటె విద్య వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారికి వర్తిస్తుందని, విద్యార్థులకు యువతి,యువకులకు ఎంతో అవసరమని తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని యువత శక్తివంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం తోపాటు మనోధైర్యం , మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని విద్యార్థులే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి మరియు బ్లాక్ బెల్ట్ లు నర్సింగ్ రావు, కరీం, అమృత రెడ్డి , అనగా మహేందర్ , షైనీ, ద్వైత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఏ ఈ ఆర్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామాంతపూర్ శ్రీరమణ పురం కాలనీ లో "బిగ్ బాష్" రూఫ్ టాప్ బాక్స్ క్రికెట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడుదారిని పడకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు. శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని ఇలాంటి బాక్స్ క్రికెట్ ను అందరూ వినియోగించుకోవాలన్నారు. బాక్స్ క్రికెట్ నిర్వాహకులు అల్లం ఆంథోనీ రెడ్డి ని ప్రత్యకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లం ఆంథోనీ రెడ్డి. రెవ్ ఫాదర్ ఆనంద్ భాస్కర్, అల్లం లూర్దు రెడ్డి, కాలనీ అధ్యక్షులు రత్న రెడ్డి,సోమనారాయణ, చుక్కల సత్యనార్యణ, శ్రీకాంత్ యాదవ్, అలీమ్,ఉపేందర్ రెడ్డి, బాబు రావు, శ్రీనివాస్,సందీప్ భాస్కర్,రాఘవేంద్ర, జాన్ విల్సన్, పి.లుకాస్, , వినయ్, లక్ష్మా రెడ్డి, బాలస్వామి, వినయ్ రెడ్డి, కర్రె ప్రవీణ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, సుధాకర్, నవీన్, మనోహర్, కిషోర్, సుధీర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, వినోద్ రెడ్డి, నరేంద్ర, వంశీ,రాయన్న,సంతోష్.తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇన్‌లైన్ హాకీ కేడెట్స్ బాలికలకు జాతీయ స్థాయిలో కాంస్య పతకం

రంగారెడ్డి జిల్లా క్రీడా సంఘ సభ్యులను కోచ్ లను సన్మానించిన క్రీడాకారుల తల్లిదండ్రులు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): తెలంగాణ ఇన్‌లైన్ హాకీ కేడెట్స్ బాలికల జట్టు 63వ నేషనల్ ఇన్‌లైన్ హాకీ చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభను కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దేశవ్యాప్తంగా బలమైన జట్ల మధ్య తీవ్ర పోటీని ఎదుర్కొని ఈ ఘనతను సాధించడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఆటగాళ్లకు సమర్థవంతమైన మార్గనిర్దేశం చేస్తూ నిరంతర ప్రోత్సాహం అందించిన రంగారెడ్డి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, కోచ్‌లు శ్రీనివాస్, సత్యం, అసిస్టెంట్ కోచ్‌లు జానకి, సాయిలను క్రీడాకారుల తల్లిదండ్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా క్రీడాకారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో తమ పిల్లలు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన రంగారెడ్డి జిల్లా క్రీడా సంఘ సభ్యులు, కోచ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం టీమ్ సభ్యులు తమ విజయంలో భాగస్వాములైన కోచ్‌లు, క్లబ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్‌లు మాట్లాడుతూ, ఆటగాళ్ల కృషి ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు.

రంగారెడ్డి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టంగుటూరి నాగరాజు జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించిన క్రీడాకారులకు, మరియు క్రీడాకారుల విజయాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కోచ్‌లకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తరఫున టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు ప్రతీక, జ్వన్న, రిత్విక, హర్షిణి, తన్వి ,ఠాకూర్, అనిక్ష రెడ్డి తమ ప్రతిభతో జట్టును విజయపథంలో నడపడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే, ప్రతి దశలో ఆటగాళ్లకు అండగా నిలిచిన తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన బలంగా నిలిచిందని జట్టు నిర్వాహకులు తెలిపారు.



## హెచ్ఎమ్‌టీ గ్రౌండ్‌లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మహా గొండల్ పూజ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి1( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట భావాసర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో హెచ్ఎమ్‌టీ గ్రౌండ్‌లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మహా గొండల్ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భావాసర్ క్షత్రియ సమాజ్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు దౌలగారు, ఉపాధ్యక్షులు కమలాకర్ మహేందర్కర్, రఘునాథ్ ఆస్తీకర్, ట్రెజరర్ జంబూనాథ్ రావు డూయిజోడే, జనరల్ సెక్రటరీ నవీన్ అకోడ్, జాయింట్ సెక్రటరీ నవీన్ పాటలే, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, సభ్యులు రాజు, నవీన్ టెంకార్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోల సంజీవ్ రెడ్డి, కప్పా సుబ్బా రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ లో ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం సందర్భంగా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారు తీర్థప్రసాద్ స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం రంగారెడ్డి నగర్ లో మహమ్మద్ షాకిర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య క్యాంపును సందర్శించి అక్కడున్న వైద్య సిబ్బందిని ప్రజలకు అందిస్తున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన నిర్వాహకుడు షాకీర్ ను శ్రీశైలం గౌడ్ అభినందించారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. పై కార్యక్రమలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి మాజీ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, కిరణ్, మరియు షాకీర్, ఖాజా బాయ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న కొలుకుల జైహింద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో మగ్దూం నగర్ లో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న కొలుకుల జైహింద్ అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ స్వామివారి కృప కటాక్షాలతో జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు. సుజిత్ కుమార్. వైస్ ప్రెసిడెంట్. రాజు. కమిటీ సభ్యులు. రాములు భాస్కర్ దినేష్ విటల్ కిషన్ నాగేష్. విట్టల్ గౌడ్ . సాయిలు యాదవ్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కక్షపూరిత రాజకీయాలపై తెలంగాణ సమాజం భగ్గుమంటున్నది

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): ఊరువాడ, పల్లెపట్నం అనే తేడా లేకుండా జనం రోడ్లపైకొచ్చి రేవంత్ రెడ్డి పాలనపై తిరుగుబావుటా ఎగురవేస్తున్నారు. ఉద్యమనేత కేసీఆర్ కక్షపూరితంగా 'సిట్' నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం రాజకీయ ప్రతీకారంతోనే ఈ నోటీసులు ఇచ్చారని మండిపడుతున్నారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఏమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాలమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసన వ్యక్తం చేశారు. కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ ఊరుకోదని బీఆర్ఎస్ నాయకుల స్పష్టం చేశారు.



## విలువలు లేని మాజీ మంత్రి.. అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదు

**– మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– నిన్న రాత్రి ఆంధ్రప్రదేశ్లో మాజీ మంత్రి విలువలు లేని వ్యక్తి అంబటి రాంబాబు, ఆంధ్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా తీవ్రంగా ఖండిస్తూన్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలే కాక భారతదేశ వ్యాప్తంగా కూడా పేరు ప్రతిష్టలు కలిగిన ముఖ్యమంత్రిగా అనునిత్యం ప్రజల కోసం పాటుపడుతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయుచు గతంలో ప్రధానమంత్రి అవకాశం వచ్చినా కూడా తునప్రాయంగా వదిలిపెట్టి తెలుగు రాష్ట్రాలు తెలుగు ప్రజలు గౌరవంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయుచున్న చంద్రబాబు నాయుడు మీద విలువల్లేని వైయస్సార్ పార్టీ నాయకులు వారి అధ్యక్షులు మాజీ మంత్రులు ప్రజలు ఛీ కొట్టిన కూడా 11 సీట్లకే పరిమితం చేసినా కూడా అసెంబ్లీకి వెళ్లకుండా ఫ్రస్టేషన్ లో గౌరవ చంద్రబాబునాయుడు ని గౌరవ లోకేష్ బాబు ని దూషించడం, బజారు మనుషుల వలె మాట్లాడు తూ ప్రజాస్వామ్యాన్ని విలువ లేకుండా చేయుచున్నారన్నారు. అలాంటి వారికి రాబోయే రోజుల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారని, వైఎస్ఆర్ పార్టీ గతంలో 11 సీట్లకు పరిమితం అయితే తదుపరి జరగబోయే ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగు అవుతుందన్నారు. ముఖ్యంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకుల అట్టి నీచ భాషను తీవ్రంగా ఖండిస్తూ వారి మీద ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కందికంటి అశోక్ గౌడ్ వివరించారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జగదీశ్వర్ గౌడ్**

**ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి: పల్లపు సురేందర్**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే): హుడా జాయింట్ యాక్షన్ కమిటీ మరియు శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్కంద హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్, రాజు నాయక్ లతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్, పల్లపు సురేందర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో కొత్త ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం చాలా అవసరమని.. పౌష్టికాహారం, నిత్య వ్యాయామం, మరియు క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె జబ్బులు, మధుమేహం మరియు ఇతర దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో సహాయపడతాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన స్కంద హాస్పిటల్స్ వైద్య బృందానికి, నిర్వాహకులకు, స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు స్థానిక ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు అందించారు. ఈ హెల్త్ క్యాంప్ ద్వారా పేదలు, మధ్యతరగతి ప్రజలు పెద్ద సంఖ్యలో లబ్ధి పొందారని నిర్వాహకులు తెలిపారు.




## ఉపాధి హామీపై కేంద్ర కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ భగ్గుమంది

**మహాత్మా గాంధీ పేరు తొలగింపు దుర్మార్గం**

**– హైదర్‌నగర్‌లో కాంగ్రెస్ నిరసన**

కూకట్ పల్లి; ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదర్‌నగర్‌లో ఘన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు మోహన్ రెడ్డి నాయకత్వం వహించగా, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల పాలిట ఆశాజ్యోతి అయిన ఉపాధి హామీ పథకాన్ని అణిచివేసే కుట్రలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రం తన వంతు 60 శాతం నిధులు మాత్రమే ఇచ్చి, మిగతా 40 శాతం రాష్ట్రాలపై మోపడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా, ఉపాధి హామీ పథకం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను అవమానించడమేనని, ఇది బీజేపీ ప్రభుత్వ దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. గాంధీ పేరు తొలగింపును కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫయాజ్ (లేబర్ సెల్ హైదర్‌నగర్ అధ్యక్షుడు), సాదా టిడిపి మహేష్, సాజిద్ పాషాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**– కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో 200 మంది కార్యకర్తల చేరిక**

**– పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానం**



కూకట్‌పల్లి; ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ బలపాటుగా మారే విధంగా ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో సుమారు 200 మంది కార్యకర్తలు బండి రమేష్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయని అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న ఈ వలసలు శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. అంతకుముందు మోటేపల్లి రంగమ్మోహన్ ఆధ్వర్యంలో కూకట్పల్లి ప్రభుత్వ కళాశాల నుంచి కెపిహెచ్బి బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, బండి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కేసీఆర్‌కు సిట్ విచారణను ఖండిస్తూ గోశామహల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల నల్లబ్యాచ్‌లతో నిరసన

**– గోషామహల్ ఇంచార్జి ఆర్ వి మహేందర్ పటేల్**

హైదరాబాద్; ఫిబ్రవరి1(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ మహాత్మ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపడం అన్యాయమని ఖండిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గోశామహల్‌లో భారీ నిరసన చేపట్టారు. గోడేకికబర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నల్లబ్యాచ్‌లు ధరించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్‌డౌన్ అంటూ ఘోషిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. గత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులేని విజయం లభించిన నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందన్న భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం సిట్ నోటీసుల పేరిట కేసీఆర్‌ను వేధిస్తోందని ఆరోపించారు. ఇది పూర్తిగా డైవర్షన్ రాజకీయాలలో భాగమేనని మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా కేసీఆర్‌ను ఏమి చేయలేరని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు అండగా ఉన్నారని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశారు.

## స్వదేశీ భావనకు పరుగులు... మూసాపేటలో ఘనంగా 'రన్ ఫర్ స్వదేశీ'

**దేశీ ఉత్పత్తులే దేశ ఆర్థిక బలానికి పునాది .....**

**స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర నాయకులు, కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ సందీప్**




కూకట్ పల్లి; ఫిబ్రవరి 1(వాయిస్ టుడే) : స్వదేశీ భావనను ప్రజల్లో బలంగా నాటేందుకు స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో మూసాపేట ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో 'రన్ ఫర్ స్వదేశీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశీ ఉత్పత్తుల వినియోగం, ఆర్థిక స్వావలంబనపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సాగింది. ఈ కార్యక్రమానికి స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర నాయకులు, కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ సందీప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వదేశీ అనేది కేవలం ఒక నినాదం కాదు... అది మన దేశ ఆర్థిక బలోపేతానికి మూలాధారం. మనం వినియోగించే ప్రతి ఉత్పత్తి దేశీయంగా తయారైతే రైతులు, చిన్న పరిశ్రమలు, కార్మికులకు ఉపాధి లభిస్తుంది. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం తగ్గించి దేశీ ఉత్పత్తులను వినియోగించడమే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలంటే స్వదేశీ భావనను ప్రతి విద్యార్థి, యువత మనసులో నాటాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి విద్యార్థులే ముందుండి నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పరుగెత్తుతూ "స్వదేశీ--దేశ బలం", "దేశీ వాడకం--దేశ అభివృద్ధి" వంటి నినాదాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ఉత్సాహం, శాసనబద్ధమైన నిర్వహణ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆరిఫ్ ఖాన్, ఉపాధ్యాయులు రాములు, గోపి, నరేందర్, శ్రీహరి, పాఠశాల విద్యార్థులు మరియు స్వదేశీ జాగరణ మంచ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెయిన్బో విస్టాస్ పరిసరాల్లో దోమల బెడద తీవ్రం

**– కాముని చెరువును ఖాళీ చేసి పూడికతీత చేపట్టాలి కాలనీవాసుల డిమాండ్**

**– రెయిన్బో విస్టాస్ బండి మధుసూదన్ రెడ్డి**




కూకట్ పల్లి;ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని రెయిన్బో విస్టాస్‌తో పాటు చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రజలు తీవ్రమైన దోమల సమస్యతో అల్లాడిపోతున్నారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువులన్నీ గుర్రపు డెక్కలతో పూర్తిగా కప్పబడి పచ్చని పంట పొలాలను తలపిస్తున్నాయి. ఈ పరిస్థితి కారణంగా దోమల ఉత్పత్తి విపరీతంగా పెరిగి, ఉదయం--సాయంత్రం--రాత్రి అన్న తేడా లేకుండా కాలనీలపై మెరుపు దాడిలా దోమల దాడి కొనసాగుతోంది. దోమల బెడద వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నా, దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్రపు డెక్క తొలగింపు పేరుతో కాంట్రాక్టులు ఇచ్చినా, అది శాశ్వత పరిష్కారం కాదని వారు చెబుతున్నారు. కాలనీవాసుల అభిప్రాయం ప్రకారం, చెరువుల్లో నిల్వ ఉన్న మురికి నీటిని పూర్తిగా దిగువకు వదిలివేస్తే గుర్రపు డెక్క సహజంగానే ఎండిపోతుంది. రానున్న ఎండాకాలంలో చెరువులు ఖాళీగా ఉండి ఎండిపోతే, చెరువు అడుగున పగుళ్లు ఏర్పడి భూగర్భ జలాల రీచార్జ్‌కు కూడా అవకాశం ఉంటుందని వారు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎండాకాలంలో చెరువుల పూడికను పొలాలకు తరలించే విధానం ఉండగా, నగరాల్లోని చెరువులు దశాబ్దాలుగా పూడికతీతకు నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా రెయిన్బో విస్టాస్ పక్కన ఉన్న కాముని చెరువు వద్ద పెద్ద ఎస్‌టిపి నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తులో అక్కడ శుద్ధి చేసిన నీటిని చెరువులోకి వదిలే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఇప్పుడే చెరువును పూర్తిగా ఖాళీ చేసి పూడికతీత చేపడితే గుర్రపు డెక్క పూర్తిగా తొలగిపోతుందని, దోమల సమస్య తక్షణమే తగ్గుతుందని కాలనీవాసులు భావిస్తున్నారు. చెరువును శుభ్రపరచి



ఎస్‌టిపిలో శుద్ధి చేసిన నీటిని వదిలితే, అది మంచినీటి చెరువుగా మారి చుట్టుపక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరగడానికి కూడా దోహదపడుతుందని వారు అంటున్నారు. ఈ అంశం రెయిన్బో విస్టాస్‌తో పాటు ఆ చెరువు చుట్టుపక్కల ఉన్న అన్ని కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల ప్రధానమైన అభిప్రాయమని పేర్కొన్నారు. అందుకే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యపై సానుకూలంగా ఆలోచించి, కాముని చెరువులోని నీటిని పూర్తిగా తొలగించి పూడికతీత పనులు చేపట్టి, శుద్ధి చేసిన నీటిని నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# గాంధీ ఆస్పత్రిలో కానిస్టేబుల్ సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి నివాళి

**సౌమ్య కుటుంబానికి 'కోటి' ఎక్స్‌గ్రేషియా, సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం..**

**దుండగుల వెన్ను వణికేలా కఠిన చర్యలు..**

**పరిశీలనలో ఎక్సైజ్ కు ఆయుధాల కేటాయింపు...**

**ఒక రోజు వేతనాన్ని సౌమ్య కుటుంబానికి అందిస్తామని ప్రకటించిన ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది...**

సికింద్రాబాద్ , ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళు లర్పించారు. అనంతరం సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్య లేని లోటు భర్తీ చేయలేనిదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

సౌమ్య కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. సౌమ్య సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకు వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఒక్క రోజు వేతనాన్ని సౌమ్య కుటుంబ సభ్యులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని, తమ సహచరిని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత ప్రభుత్వ కర్తవ్యమని, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జోలికి వచ్చే దుండగుల వెన్ను వణికించేలా అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే నిర్ణయం తమ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ముఠాల పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రెండు నిముషాల మౌనం పాటించి, ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఖురేషి, ఉప కమిషనర్లు జె.హరికిషన్, అంజన్ రావు, చంద్రయ్య, ప్రదీప్ రావు, కృష్ణ ప్రియ, డి.శ్రీనివాస్, నవీన్ కుమార్, అంజిరెడ్డి, సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, తెలంగాణ ప్రోహిబిషన్ & ఆబ్కారీ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు టి.లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి చంద్ర శేఖర్ , విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, భరత్, ఏడుకొండలు, ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం కృష్ణ, మధుబాబు, కానిస్టేబుల్ సంఘం అధ్యక్షుడు పి.రాజిరెడ్డి, నాగరాజు, అనంత్ రెడ్డి, మల్లేష్ తో పాటు సుమారుగా 500 మంది ఆబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.



## బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలో సీ.ఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రదర్శిస్తుందని దానికి నిరసనగా బన్సిలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బోలక్పూర్ ప్రధాన చౌరస్తా లో ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద సీనియర్ నాయకులు పవన్ కుమార్ గౌడ్, ఏసూరి మహేష్, డివిజన్ అధ్యక్షుడు ఎల్ వెంకటేశం రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డి పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్, ఎం.ఆర్. రాంబాబు, మహేందర్ కుమార్, శైలేందర్, వెంకట్ ముదిరాజ్, మక్సూల సదానంద్ తదితరులు ఉన్నారు. అనంతరం గాంధీనగర్ పోలీసులు డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు), మహేందర్ గౌడ్, ఏసూరి శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్ లను అరెస్ట్ చేశారు.



## కంటోన్మెంట్ బోర్డు విలీన పోరాట జేఏసి ఏర్పాటు సన్నాహక సమావేశం



సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేసిన రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గం లోని కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీల వాసులు, మేధావులు, కవులు, కళాకారులు తమ సంఘీభావాన్ని తెలిపి ఈ పోరాటాన్ని జేఏసీ ఏర్పాటు చేసి ముందుకు తీసుకు వెళ్లి సాధిద్దామని దీక్ష శిబిరం లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయానికి కొనసాగింపుగా ఆదివారం బొల్లారంలో లోని బీ ప్యాలెస్ లో జేఏసీ ఏర్పాటు సన్నాహక సమావేశం నిర్వహించారు. దాదాపు 3 గంటల పాటు సాగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పై వివిధ రూపాల్లో ఒత్తిడి తేవాలని నిర్ణయించారు.వివిధమార్గాలను ఖరారు చేసుకుని అధికారికంగా జేఏసీ ప్రకటన, కార్యాచరణ ఉంటుందని అన్నారు. జిహెచ్ఎంసి లో జరిగిన అభివృద్ధితో పోల్చుకుంటే 30 ఏళ్ళు వెనుక బడ్డ కంటోన్మెంట్ ప్రాంతం బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయితేనే ఈ ప్రాంతానికి సర్వరోగనివారిణి లాగా ఉపయోగపడి అభివృద్ధికి నోచుకుంటుందని సమావేశంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. 6 ఏళ్ళుగా ఎన్నికలు లేక ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని అన్నారు.రిలే నిరాహార దీక్ష ద్వారా విలీనం జరగాల్సిన ఆవశ్యకతను అందరికీ తెలిసేలా చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సమావేశానికి హాజరైన వారు అభినందించారు. విలీన పోరాటానికి నిస్వార్థంగా కలిసివచ్చే వారందరికీ ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ ప్రాంతంలోని 40 కాలనీల అధ్యక్షులు, పలువురు మేధావులు, కవులు, కళాకారులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



# ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ పెరగడం హర్షణీయం...

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026--27 లో స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల తో పాటు కార్పొరేషన్ ల అభివృద్ధి కోసం ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ పెంచడం హర్షించదగ్గ విషయమని, ఇది కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ అన్నారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా నిలుస్తోందని కొనియాడారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, పట్టణాభివృద్ధి వంటి కీలక రంగాల్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంపు ద్వారా దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి సంబంధించిన అంశాలపై స్పందిస్తూ, ఐటీ, ఫార్మా, స్టార్టప్‌లు, పరిశ్రమల హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఈ బడ్జెట్‌లో తీసుకున్న చర్యలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, రోడ్డు కనెక్టివిటీ, పట్టణ మౌలిక వసతుల మెరుగుదల ద్వారా హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో మరింత పోటీగల మెట్రోగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి, (ఎం.ఎస్.ఎం.ఈ) లకు మద్దతు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించే విధంగా కేంద్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని అన్నారు. అలాగే ఐటీ, సెమీకండక్టర్, బయోఫార్మా వంటి ఆధునిక రంగాలపై పెట్టుబడులు పెరగడం ద్వారా హైదరాబాద్ దేశ ఆర్థిక వృద్ధికి కీలక కేంద్రంగా మరింత బలపడుతుందని అన్నారు. వ్యవసాయ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు దీర్ఘకాలిక భరోసాను కల్పిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు



సాగుతోందని తెలిపారు. (ఎం.ఎస్.ఎం.ఈ)లు, చిన్న-మధ్య తరహా పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువతకు కొత్త ఉద్యోగ మార్గాలు తెరవబడతాయని అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం ద్వారా పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే అంశమని, ప్రజల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరిచేలా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని తెలిపారు. రక్షణ రంగం, ఆధునిక సాంకేతిక రంగాలపై దృష్టి పెట్టడం ద్వారా దేశ భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. మొత్తంగా దేశాభివృద్ధి, హైదరాబాద్ నగర ప్రగతి, ప్రజల సంక్షేమం, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాదిగా నిలుస్తుందని రామకృష్ణ తెలిపారు.



## రవిదాస్ జీ బోధనల ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం, ప్రేమ సందేశాన్ని అందించారు

**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ....**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): గురు రవిదాస్ జీ తన బోధనల ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం, ప్రేమ సందేశాన్ని అందించారని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రామ్‌నగర్ లో పూజ్య గురువు, సంఘ సంస్కర్త అయిన రవిదాస్ జీ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ గురు రవిదాస్ జి... నైతిక క్రమశిక్షణ,సరళత, మార్గాన్ని అనుసరిస్తూ, కుల, మతాల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ ఆచరణీయంగా ఉంటాయని, మానవ విలువలను స్వీకరించే దిశగా మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని బండారు దత్తాత్రేయ అన్నారు. ఆయన బోధనలను మన జీవితాల్లోకి చేర్చుకుని, దేశ నిర్మాణంలో చురుకుగా పాలుపంచుకోవాలని దేశ యువతకు ఆయన పిలుపునిచ్చారు.



## షామీర్పేట్ కట్ట మైసమ్మ ఆలయానికి లక్ష విరాళం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): షామీర్పేట్ కట్ట మైసమ్మ పునర్నిర్మాణ అభివృద్ధిలో భాగంగా ఆలయం ముందు నిర్మించే షెడ్డు కు కొమరవెల్లి మల్లన్న ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు గాంధీనగర్ వాస్తవ్యుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు పురోహితులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ విరాళం ఆయన తండ్రి పయ్యావుల నర్సింగ్ యాదవ్, భార్య సరిత, కుమారుడు అంకిత్, కుమార్తె మోనిస కోరిక మేరకు జ్ఞాపకార్థంగా ప్రవీణ్ యాదవ్ తల్లి కీర్తిశేషురాలు పయ్యావుల శకుంతల పేరు పై అందజేసినట్లు తెలిపారు.





## సి.పి.ఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే తలసాని...

**గాంధీలో జనహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై శిక్షణ**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదని మాజీమంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం గాంధీ మెడికల్ కాలేజ్ ఆవరణలో మెడికల్ కాలేజీ, జనహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్తీ ఆహారం, కలుషితమైన వాతావరణం వలన కూడా వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మన ముందు జనరేషన్ వారు ఎలాంటి కల్తీ లేని ఆహారం తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, ఎక్కువకాలం పాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించారని వివరించారు. ప్రస్తుతం మనం కల్తీ ఆహారం తినడం, ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ప్రస్తుత కాలంలో ప్రధానంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. గుండెపోటుకు గురైన వారికి తక్షణమే సిపిఆర్ చేయడం వలన మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించే వరకు బ్రతికించే అవకాశాలు ఉంటాయని అన్నారు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. సిపిఆర్ పై ఉచిత శిక్షణ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింహామూర్తి, రవీందర్, డాక్టర్ లు లింగమూర్తి, రాజశేఖర్, నోముల ప్రకాష్, రాజశేఖర్, మహేశ్వర్ రెడ్డి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, శ్రీధర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశం (రాజు), నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.





## పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహించిన సుందర్ మాస్టర్ దంపతులు

కంటోన్మెంట్: ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యూ బోయిన్పల్లి చిన్నతోకట్ట గ్రీన్ ఫీల్డ్ కాలనీలో ప్రతి నెల పౌర్ణమి రోజు క్రమం తప్పకుండా ఫోర్ మెన్ గ్రూప్ వి ఎస్ ఎంటర్ ప్రైజెస్ అధినేత సుందర్ మాస్టర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం తో పాటు ముత్తైదులకు పసుపు బొట్టు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా సుందర్ మాస్టర్ మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజు స్వచ్ఛమైన వాతావరణం లో సక్రమమైన ఏర్పాట్లతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు సూచించారు. అవసరమైన వారికి భోజనం అందించి వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు అన్నదానం మహా దానం అనే భావనతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు మానవత్వం మరియు సేవాభావాని పెంపొందించే ఈ కార్యక్రమానికి కాలనీవాసులు ఆదర్శంగా నిలవడం గర్వకారణం అని తెలిపారు భవిష్యత్తులో ఈ అన్నదాన కార్యక్రమాలు మరింత విస్తృతంగా ఎక్కువ మందికి ఉపయోగపడేలా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తే సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని కాలనీవాసులు మరియు యువత స్వతంత్ర సేవకులు అందరూ కలిసి విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు అనంతరం కాలనీ వాసులు సుందర్ మాస్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో యూనియన్ సభ్యులు కాశి ప్రభాకర్,నెట్టికల్ వెంకటేష్ ఉదయ్, అంజి,సుధాకర్ రాము తదితరులు పాల్గొన్నారు



## చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### సిట్ నోటీసులకు నిరసనగా బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

కాజీపేట,వాయిస్ టుడే: ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని కాజీపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఆదివారం కాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంచు కృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ అంటే తెలంగాణ శిఖరం అని.. ఆ శిఖరాన్ని ఢీ కొట్టాలంటే 100 మంది రేవంత్ రెడ్డిలు వచ్చిన సరిపోరని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలకు మేలు చేస్తే సమైక్యాంధ్ర నాయకుడు లాగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్,గబ్బెట శ్రీనివాస్,బెదరకోట రంజిత్,మహిమూద్,బరిగెల వినయ్,దువ్వ కనకరాజు,కొండ్ర శంకర్,కాటాపూర్ రాజు,పెద్దకాసు నాగరాజు,పాలడుగు శివకుమార్,బాచి,రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా;ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.



## గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామం లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారి కల్యాణం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించు కున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానిం చారు.గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సుల తో ప్రజలంతా ఆయురా రోగ్యాల తో అష్టైశ్వర్యాల తో ఉండాలని సకాలం లో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలోకి నీలం మధు

### చిట్కుల్ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం..

### కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఆయా వార్డులలో ప్రచారం..

### ప్రజల నుంచి అపూర్వ స్పందన..



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. అదివారం తన స్వగ్రామం చిట్కుల్ నుంచి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5,6, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు.

నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణాలు మొదలు పెడతామన్నారు. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మన ప్రాంత అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డ్ అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన గూడెం మధుసూదన్ రెడ్డి

### మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయాలి..

### క్షేత్రస్థాయిలో పనిచేయండి..

### ప్రతి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి..

### సిట్ విచారణ అనంతరం ప్రత్యేక భేటీ..



పటాన్చెరు : పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు శ్రీ గూడెం మధుసూదన్ రెడ్డి గారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం సాయంత్రం సిట్ విచారణ అనంతరం హైదరాబాదులోని నంది నగర్ లో గల శ్రీ కెసిఆర్ గారి నివాసంలో కలిశారు. మున్సిపల్ ఎన్నికలలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జండా ఎగరవేసి క్లీన్ స్వీప్ సాధించాలని సీఎం కేసీఆర్ సూచించారని గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. గత దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి క్షేత్రస్థాయిలో పని చేసి బిఆర్ఎస్ అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకొని వస్తామని గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## సుప్రభాత్ మోడల్ స్కూల్‌లో ఘనంగా 20వ వార్షికోత్సవ వేడుకలు

నాచారం (వాయిస్ టుడే) :నాచారం లోని సుప్రభాత్ మోడల్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. విద్యా సంవత్సరం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు జడ్జి మాధవి దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారూ. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ నర్సింహ రెడ్డి, ప్రిన్సిపాల్ విశాల్ భాను, డైరెక్టర్ సంపత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ఏ ఓ ఆశలత పాల్గొన్నారు.




## రామచంద్రాపురంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర

### “ప్రజలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి” కాట సుధాశ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని ఘనంగా సన్మానించారు.

# ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఏర్పాటు

### ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్..

### ప్రధాన కార్యదర్శిగా నర్సింహారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా ) నూతన అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ ఎన్నికయ్యారు. ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం,చంద్రమౌళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్,ప్రధాన కార్యదర్శి లుగా ఆనంద నర్సింహరెడ్డి,పెంబర్ల కుమార్ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి, సలహాదారులుగా కడారి బాలేశం,మాటూరి శ్రీనివాస్ , మచ్చ శ్రీహరి , కంచు శ్రీనివాస్,డి సురేష్ , పారెల్లి సాగర్ గౌరవాధ్యక్షులుగా ఓంకారం సంతోష్ రాజు , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పయ్యావుల సంతోష్ , డిప్యూటి జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు , ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్ , కందుకూరి ప్రశాంత్ , గోరుకంటి నరేందర్ , బొంతు స్టాలిన్, కోశాధికారులు గా ఆర్,యాదగిరి, సారా వెంకటేష్ గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా పి.తిరుమల్ రెడ్డి , కొయ్యేడి కరుణాకర్ , ఎడపాక సురేష్,దొడ్డి శోభన్ , శ్రవణ్,జాయింట్ సెక్రటరీ లుగా దత్రపు దేవా,బల్ల సూర్యం,ప్రవీణ్, కె. జీవన్ గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లుగా పబ్బు కిరణ్ , ఉపేందర్,షేక్ పాషా , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి.రాజు , విష్ణు,లక్ష్మణ్,వెంకట్ రెడ్డి , సోనిశ్రీ , ప్రసాద్,చంద్రశేఖర్ , అరుణ్ , శ్రీకాంత్ , శ్రీధర్ , సిద్ధు,జి.వెంకటేష్ , సి.చరేష్ , డి.శివ తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం తీసుకొచ్చేలా నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఏర్పాటుతో ఉప్పల్ మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, జర్నలిజం మరింత బలంగా ముందుకు సాగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు .

# కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

## చిగురుమామిడిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



చిగురుమామిడి, ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ (ఎస్ఐటీ) నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఆందోళనకు దిగారు. మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌పై రాజకీయ ప్రతీకార ధోరణితోనే ఎస్ఐటీ నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల సమస్యలను పక్కన పెట్టి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రతిపక్ష నాయకులపై విచారణల పేరుతో వేధింపులకు పాల్పడటం సరికాదన్నారు. రైతుబంధు, మహాలక్ష్మి, కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి పథకాలను మరిచి, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ ప్రజలు ఊరుకునేది లేదని, అవసరమైతే ఉద్యమ స్థాయిలో పోరాటాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ సన్నీళ్ళ వెంకటేశం, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, ఒంటెల కిషన్ రెడ్డి, బోయిని రమేష్, ఉప సర్పంచులు కాశబోయిన విజయలక్ష్మి రాజు, మెడబోయిన రాజు, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, వార్డు సభ్యులు పెనుకుల శ్రీనివాస్ (డైబు), చెరుకు సమ్మయ్య, ఆగయ్య, నాయకులు చెరుకు సంజీవ్, పెనుకుల శ్రీనివాస్, కనగండ్ల కొమురయ్య, పెనుకుల కిరణ్, దావ శ్రీనివాస్, అజయ్, గోగొని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో వ్యూహాత్మంగా వ్యవహరించాలి

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యకుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యకుడు బండారి రమేశ్ అధ్యక్షతన జరిగిన మండల పార్టీ ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, గెలుపు కోసం అందరం కష్టపడి పని చేయడమే కాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మనమంతా పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆయన మద్దతుగా నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో మండలానికి చెందిన పార్టీశ్రేణులంతా పాల్గొనాలని ఆయన కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల ఒనగూరే ప్రయోజనాలేమిటో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. 8వ డివిజన్ తోసహా కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తేనే గెలుపు ఖాయమవుతుందన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఎలాంటి భేషజాలు లేకుండా పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణరెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవరెడ్డి, జాప మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, పొన్నాల సంపత్, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఐతం మహేశ్ పాల్గొన్నారు.

## కవిత సమక్షంలో జాగృతిలో చేరికలు




కరీంనగర్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే): తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరిన కరీంనగర్ మున్సిపల్ లో 12 వ డివిజన్ నుండి ఐయిల్ల ప్రసన్న. 18 వ డివిజన్ నుండి ఉలేందుల నరేష్. 35 వ డివిజన్ నుండి మాధవిలత జాగృతిలో చేరినారు వీరికి జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఅధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుతో కలిసి పోటీ చేయడం జరుగుతుందని కరీంనగర్ లో సింహం గుర్తు మీద పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కరీంనగర్ జిల్లా అంటేనే ఉద్యమాలకు ఖిల్లా అని ఇప్పటి కరీంనగర్ మున్సిపల్ ను పాలించిన పార్టీలు ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని పేరుకే కరీంనగర్ స్మార్ట్ సిటీ కానీ గత పాలకుల అవినీతి కారణంగా ఇప్పటికీ కరీంనగర్ ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి, బీఆర్ఎస్ ఒకటి ఒప్పంద రాజకీయాలు చేస్తున్నాయని వారు అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించు కోవడం లేదని కరీంనగర్ నగరంలో అభివృద్ధి జరగాలంటే చిత్తశుద్ధితో పనిచేసే నాయకులు రావాలని అలాంటి నాయకులకు జాగృతిలో కోదవలేదని వారు అన్నారు. కాబట్టే తెలంగాణ జాగృతి మరియు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కలిసి అభివృద్ధే లక్ష్యంతో సామాజిక తెలంగాణ నినాదంతో మీ ముందుకు వస్తున్నారని కరీంనగర్ లో మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ జాగృతి మరియు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బలపరిచిన అభ్యర్థులను సింహం గుర్తు మీద ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## గోవిందరాజుల స్వామివారి కల్యాణోత్సవం

## హాజరైన చల్మెడ లక్ష్మీనరసింహారావు

చందుర్తి ,సనుగుల వాయిస్ టుడే: ఫిబ్రవరి 2 : స్వామివారిని దర్శించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్మెడ వెంట మాజీ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, పార్టీ నాయకులు రాఘవరెడ్డి, బైరగొని రమేష్, కరుణాకర్, రాజయ్య, గోపాల్, గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.





## ఉల్లంపల్లి-సుందరగిరి తారు రోడ్డు పనులకు శ్రీకారం

**దశాబ్దాల నాటి ప్రజల కల నెరవేరనున్న వేళ...**
**గ్రామాభివృద్ధికి మరో కీలక ముందడుగు**

చిగురుమామిడి, ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే) : ఉల్లంపల్లి గ్రామం నుంచి సుందరగిరి వరకు దశాబ్దాల కాలంగా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతుండటంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఈ మేరకు తారు రోడ్డు నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ఉల్లంపల్లి--సుందరగిరి మధ్య ప్రాంతంలో నిల్వ చేస్తూ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రభుత్వాలు మారినా ఈ మార్గానికి రోడ్డు ఏర్పాటు కాకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర బురద, వేసవిలో దుమ్ము ధూళి కారణంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాల సమయంలో అంబులెన్స్‌లు గ్రామానికి చేరలేని పరిస్థితులు ఏర్పడగా, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో అపారమైన కష్టాలు అనుభవించారు. గ్రామ ప్రజల బాధలను అర్థం చేసుకొని ఉల్లంపల్లి--సుందరగిరి తారు రోడ్డు నిర్మాణానికి ఆమోదం ఇచ్చి, పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, గ్రామ సర్పంచ్ అలువాల శంకర్, గ్రామ పెద్దలు మరియు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామాభివృద్ధికి కొత్త ఊపొచ్చేలా విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార రంగాలకు మరింత ప్రోత్సాహం లభించనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉల్లంపల్లి గ్రామ చరిత్రలో ఈ తారు రోడ్డు ఒక కీలక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేణి శివకుమార్ యువప్రతిభ యూత్ అధ్యక్షులు, సామాజిక సేవకులు సుదగోని శ్రీనివాస్ మాట్లాడుతూ---ఈ రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజల దశాబ్దాల కోరిక అని, దీనికోసం గ్రామస్తులు అనేకసార్లు పోరాటాలు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో ఫలితం దక్కలేదని గుర్తుచేశారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం గౌరవ మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించడంపై ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉల్లంపల్లి--సుందరగిరి తారు రోడ్డు నిర్మాణంతో ప్రజలకు, విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానవేని జితేందర్, వార్డు సభ్యులు కొత్త మధు, కానవేణి మల్లయ్య, సుదగోని దినేష్, నాంపల్లి తిరుపతి, కానవేణి ఓదయ్య, చీమూర్తి నర్సయ్య, సుదగోని రామచంద్రం, కొండ జగన్, కొలిపాక భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు కర్తవ్యాలే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**బీజేపీ అధ్యక్షుడు గంగాడీ కృష్ణ రెడ్డి**



కరీంనగర్, ఫిబ్రవరి 01(వాయిస్ టుడే): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, ప్రజలందరి ఆకాంక్షల్ని నెరవేర్చడం లాంటి మూడు కర్తవ్యాలే లక్ష్యంగా చారిత్రకమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రపంచ మార్కెట్తో పోటీ పడేవిధంగా, భారత ఆర్థిక ప్రయాణం స్థిరంగా స్థిరంగా కొనసాగించే విధంగా అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. బడ్జెట్ ప్రధానంగా ఉపాధి కల్పన, మధ్యతరగతికి ఊరట, టెక్నాలజీ అభివృద్ధి పై దృష్టి సారించిందన్నారు. ఆదాయపు పన్ను, వ్యక్తిగత ఆర్థిక అంశాలు, వేతన జీవులకు ప్రయోజనం చేకూర్చేలా కొత్త పన్ను విధానంలో మరిన్ని మార్పులు చేయడం శుభపరిణామన్నారు. ఉపాధి, నైపుణ్య అభివృద్ధి నిరుద్యోగతను తగ్గించేందుకు ప్రభుత్వం ఐదు ప్రధాన పథకాలను బడ్జెట్లో ప్రకటించడం హర్షనీయమన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, డిజిటల్ అగ్రికల్చర్ వచ్చే మూడేళ్లలో 6 కోట్ల మంది రైతులకు డిజిటల్ పద్ధతిలో భూమి వివరాలు, పంటల నమోదు కల్పించడం, కోటి మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా ప్రోత్సకాలు అందించడం నూనె గింజల సాగును పెంచేందుకు ఆత్మనిర్భర్ ఆయిల్ సీడ్స్ అభియాన్ బలోపేతం లాంటి చర్యలు వ్యవసాయ రంగానికి నూతనఉత్తేజం ఇచ్చేలా ఉన్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపుల పట్ల బిజెపి జిల్లా శాఖ పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

**ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు సేవలు అందిస్తారు.**
**రేపటి నుంచి సేవలు అందుబాటులోకి.**
**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం.**

రాజన్న సిరిసిల్ల జిల్లా;ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించు కోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సేవలు రేపటి నుంచి (సోమవారం ఫిబ్రవరి 2వ తేదీ) అందు బాటులోకి వస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో రూపొం దించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా ల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవా లని సూచించారు. జిల్లా లో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.




## గెలుపోటములను సహజంగా తీసుకోవాలి

**మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్**

ఆసిఫ్ నగర్, ఫిబ్రవరి 01(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో వొల్లాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వొల్లాల చందు గౌడ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను చేపట్టారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు విన్నర్, రన్నర్ కప్పులతో పాటు నగదు బహుమతులు అందించారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టోర్నమెంట్‌లో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ అఫ్ ద సిరీస్ లు సాధించిన క్రీడాకారులకు మెమొంటో బహుకరించారు. మ్యాచ్ విన్నర్ కి 25 వేల నగదు బహుమతి, మ్యాచ్ రన్నర్ కి 15వేల రూపాయల నగదు బహుమతులతో పాటు కప్పులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నెలరోజుల పాటు క్రీడాకారులకు ఎలాంటి లోటు లేకుండా మ్యాచ్ నిర్వహించిన వారికి ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. గెలుపుటములను సహజంగా తెలుసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్, బావుపేట ఉపసర్పంచ్ భూస కరుణాకర్, ఖాజీపూర్ ఉపసర్పంచ్ పంజాల రమేష్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సురేష్ శేఖర్, టోర్నమెంట్ నిర్వాహకులు టోర్నమెంట్ నిర్వాహకులు వోల్లాల నాగరాజుగౌడ్, తిరుపతి, సుధాకర్ పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో మల్కాపేట్ రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల

కోనరావుపేట, వాయిస్ టుడే: ఫిబ్రవరి 2 : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య గారు వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్లు అందరూ కలిసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి మల్కపేట రిజర్వాయర్ నుండి మా ప్రాంతం నీళ్లు ఇడవాలి అని అనగానే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది మల్కపేట కొత్త చెరువు నింపడం జరిగినది ఆ ప్రాంత భూగర్భ జలాల అడుగంటకముందే నీళ్లు ఇచ్చినట్టయితే రైతులు హర్షం వ్యక్తం చేస్తారని చెప్పగానే ఈరోజు నాగారం. పల్లి మక్త .సుద్దాల. రామన్నపేట. మంగళ పెల్లి గ్రామ రైతులు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి కోనరావుపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు కొనరావుపేట రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగినది.



వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం 2 ఫిబ్రవరి 2026

# తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజలకే నోటీసులు ఇచ్చినట్టే

## మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, ఫిబ్రవరి01(వాయిస్ టుడే): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి వారు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేస్తూ. నోటీసులు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు సీరియల్ లాగా రోజుకో నోటీసులు రోజుకొకరికీ చొప్పున పంపిస్తూ కాలం వెలదీస్తూ పాలనను మర్చిపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఎప్పుడైతే అవినీతిలో కూరుకుపోతాయోఅప్పుడే ఇలాంటి నోటీసులు విచారణల పేరిట ప్రజల దృష్టి మరల్చేందుకు నాటకానికి తెరదీస్తారు అన్నారు. ఒకసారి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో, మరోసారి సర్పంచ్ ఎన్నికల్లో, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో ఇలా కేవలం ఎన్నికలప్పుడే నోటీసులు పంపడం తద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అలవాటుగా మారిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులకు ఫోన్ టాపింగ్ లతో సంబంధం ఉండదనికేవలం రాష్ట్ర ప్రజల దృష్ట్యా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ సంబంధించిన అధికారులు మాత్రమే ఫోన్ టాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ టీంలో అప్పుడు ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసిన అధికారులే ఉన్నారని, మొదటగా వారికి నోటీసులు పంపాలని రేవంత్ రెడ్డికి సూచించారు. కెసిఆర్ మీద కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు పంపుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉవ్వెత్తున ఎగిస్తుందని ఇంటిలిజెంట్ ద్వారా సమాచారం తెచ్చుకొని, నిర్వీర్యం చేయాలని ఉద్దేశంతోనే నోటీసులు, విచారణల,రోజుకో కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వాల అవినీతినీ ఎప్పటికప్పుడు బయటకు తీస్తామని హెచ్చరించారు. దేశ ప్రధానే కెసిఆర్ ను ఏం చేయలేకపోయారని,ఇక రేవంత్ రెడ్డి ఏం చేస్తారని విమర్శించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు నాయుడును ఇలాగే ఇబ్బంది పెట్టాడని,ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో ఏవిధంగా తీర్పు ఇచ్చారో దారిని చూసైనా సిగ్గు తెచ్చుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. 3 ఏళ్ల తరువాత రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 9 సీట్లే వస్తాయని జోష్యం చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆణిముత్యం బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బి ఆర్ ఎస్ పార్టీ నాగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

### ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా;ఫిబ్రవరి 01(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వాహనాల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి వంతెన, వెంకటాపూర్ బైపాస్, వేములవాడ మండలం అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం తనిఖీ చేశారు. సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఇప్పటివరకు తనిఖీ చేసిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ తరలింపును అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వాహన తనిఖీ వివరాలను స్పష్టంగా రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు, వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించి, ఎన్నికల నియమావళిని నిక్కచ్చిగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో నోడల్ అధికారి గీత, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.



## దేశాయిపేటలో ఉచిత వైద్య శిబిరం 200 మందికి పరీక్షలు

చొప్పదండి,ఫిబ్రవరి 01(వాయిస్ టుడే): చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో వజ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్, బీజేపీ నాయకులు గుంట రవి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ప్రముఖ ఛాతి వ్యాధి నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్,డాక్టర్ నల్ల దిలీప్ లు సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా ఛాతి,శ్వాస సమస్యలు,జ్వరం,కీళ్ల నొప్పులు,రక్తపోటు, మరియు మధుమేహం వంటి రుగ్మతలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్స అందించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరిక్ మందులను వినియోగించుకోవాలి. ఈ సందర్భంగా గుంట రవి మాట్లాడుతూ చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న జనరిక్ మెడికల్ షాపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "కేంద్ర ప్రభుత్వం అందించే జనరిక్ మందులు బయట మార్కెట్ ధరలో కేవలం 10 నుంచి 25 శాతం ధరకే లభిస్తున్నాయని చొప్పదండి రైతు.సహకార సంఘం ఎటువంటి లాభాపేక్ష లేకుండా వీటిని అందిస్తోంది. ప్రజలు ఖరీదైన మందుల వైపు వెళ్లకుండా,తక్కువ ధరకే నాణ్యమైన మందులు లభించే జనరిక్ షాపులను ప్రోత్సహించాలి అంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ తిరుమల-కొమురయ్య,సింగిరెడ్డి అశోక్ రెడ్డి,పెరుమాండ్ల రవీందర్, కొలిపాక మల్లేశం,వెల్మ హన్మంతరెడ్డి, చంటి బాబు,గంగస్వామి,వెల్మ లత, సుద్దాల రేణుక పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఉద్యోగులతో సమావేశమైన ఆలయ ఈవో ఎల్. రమాదేవి



వేములవాడ; ఫిబ్రవరి 1(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో రాబోయే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయానికి సంబంధించిన ఉద్యోగుల తో సమావేశం నిర్వహించారు. ఈ నెల ఫిబ్రవరి 14 నుంచి 16, 2026 వరకు జరగనున్న మహాశివరాత్రి జాతర కు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆలయ సిబ్బందికి సూచించారు. అలాగే ఇటీవల నిర్వహించిన సమ్మక్క సారల మ్మ జాతర సందర్భం గా ఆలయ ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వహించి, భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు ఈవో సిబ్బందిని అభినందించారు. ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, రాబోయే మహాశివరాత్రి జాతరను మరింత సమర్థవంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా పనిచేసి, మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలని ఈవో ఎల్. రమాదేవి గారు పిలుపునిచ్చారు.



## వైభవంగా వేంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

కోనరావుపేట,ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): కోనరావుపేట మండల పరిధిలోని గోవిందరావుపేట తండాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణ మాసోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ వేదిక పైకి స్వామి, అమ్మవార్లను వేదమంత్రాల సాక్షిగా తీసుకొచ్చారు. ఈ వేడుకలో స్థానిక సర్పంచ్ తిరుపతి గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం మరియు గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసమే సిట్ డ్రామాలు

### ఎమ్మెల్యే అనిల్ యాదవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 1: నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని భూతి ఎమ్మెల్యే అనిల్ యాదవ్ విమర్శలు చేశారు కేటీఆర్ పిలుపుతో నిర్మల్ లో నిర్వహించిన నిరసన లో ఆయన మాట్లాడుతూ సీట్ విచారణ పేరుతో టిఆర్ఎస్ నాయకులను విధిస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ వైఫల్యాలను కప్పికొచ్చుకోవడానికి ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ప్రజలు ఈ కుట్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి మొదలుకొని భారీ బైక్రాలితో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజక వర్గ ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుకుంట రాము సీనియర్ కౌన్సిలర్ అయ్యన్న గారి రాజేందర్ సీనియర్ నాయకులు గంద్రతు రమేష్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంఘరంగ వైభోగంగా, కన్నుల పండుగగా వైకుంఠ నాథుడి శోభా యాత్ర

కరీంనగర్, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే): మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని శోభయాత్రలో అశేష జన సముద్రంలా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.పాల్గొని స్వయంగా స్వామి వారి రథ వాహనాన్ని నడిపించి భక్తి పారవశ్యాన్ని పెంపొందించారు.

# చట్టానికి కేసిఆర్ అతిధుడు కాడు...

## సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం ఆమానుష్యం



కోనరావుపేట, ఫిబ్రవరి 02, (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో,బి ఆర్ ఎస్ నాయకులు దిష్టిబొమ్మలు దహనం చేయడం విచారణను పక్కదారి పట్టించడమేనని కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ చట్టానికి కేసిఆర్ అతిధుడు కాదని,ఎవరైనా వారి స్థాయి ఏదైనా సమస్యపై ప్రశ్నించిన సమయంలో హాజరు కావలసిందేని,తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం అమానుష్యమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బారాస పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఫాష మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన సమయంలో మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు. అందులో భాగంగానే లక్షల కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ఒక్క ఎకరానికి కూడా చుక్క నీరు ఇవ్వలేదని,కాంట్రాక్టర్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడాని, రాష్ట్రంలో ముఖ్యమైన నాయకులు,అధికారులు, మీడియా,సెలబ్రిటీల ఫోన్ లు టాప్పరింగ్ చేసి అనేక మందిని ఇబ్బందులకు గురి చేశారు. ఇలా ప్రతి పనిలో కేసీఆర్ 10సంవత్సరాలలో అనేక తప్పిధాలు చేసి,తన స్వంత కుటుంబాన్ని లక్షల కోట్లకు పడుగేతేలా చేసుకున్నాడని విమర్శించాడు. రాష్ట్ర ప్రభుత్వంలో సీట్ ఒక బాగమని, మొన్న కేటీఆర్, నిన్న హరీష్ రావు,నేడు కేసీఆర్ లను సిట్ శాఖ చట్ట బద్దంగా వారు పిలిచారాని, కేసీఆర్ ను కూడా ఆదివారం సీట్ కేసీఆర్ ను పిలిచారాని, దీనిని ఏదో రాష్ట్రానికే అన్యాయం జరిగిందన్నటు సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయండి బారాస పార్టీకి సబబు కాదని అయన అన్నారు. కేసీఆర్ తెలంగాణ తెస్తే, ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కర్రోళ్ల భాస్కర్,నాలుక సత్యం,బండ నర్సయ్య, బొర్ర రవీందర్,గోపాల్, చారి, శోభన్, లింబాద్రి,బండి ప్రభాకర్,అంబటి శేఖర్, వంకాయల ప్రశాంత్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో ఉన్నత స్థాయిలో నిలిపాము

## మాజీ మంత్రి గంగుల కమలాకర్

### కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర శూన్యం



కరీంనగర్, ఫిబ్రవరి 01(వాయిస్ టుడే): నలబై యాబై ఏళ్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కరీంనగర్ కు పట్టిన దరిద్రాన్ని పదేండ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తొలగించే ప్రయత్నం చేశామని అన్నారు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్.నగరంలోని కట్ట రాంపూర్ లో గల పదవ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి సతీష్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి సతీష్ బావన తో పాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు.మొదటగా స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీగా బయలుదేరి డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ కు చేసిన అభివృద్ధి శూన్యమని,ఈ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రెండు రూపాయలు కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకారలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని ప్రజలను మోసం చేసిందని, వృద్ధులకు పెన్షన్, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం,ఆడబిడ్డలకు స్కూటీ ఇలా ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు కల్పించి గద్దెనెక్కి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఈ రెండేళ్ల పాలనలో అమలు చేయని సంక్షేమాలను రానున్న మూడేళ్లలో ఇలా అమలు చేస్తారని నేను ప్రభుత్వాన్ని నిలదీశారు.వచ్చే మూడేళ్ల తర్వాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,మళ్లీ కరీంనగర్ నగర అభివృద్ధి తానే మంత్రిగా చేస్తానని, పదవ డివిజన్ ను దత్తత తీసుకొని తలతలలాడే విధంగా సుందరంగా తీర్చిదిద్దుతానని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో చేసిన అభివృద్ధిని చూడాలని,అదేవిధంగా రాబోవు కాలంలో కూడా టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందన్నారు.పదవ డివిజన్ బి.ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి సతీష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్,ఉమాపతి,నాయకులు కర్ర సూర్య శేఖర్,పొన్నం రాజు,పదవ డివిజన్ పార్టీ అభ్యర్థి మర్రి సతీష్ బావన లు పాల్గొన్నారు.అనంతరం నగరంలోని 56వ డివిజన్ లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాటిపెల్లి శ్రీవాణి- సుభాష్ లతో కలసి పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.కారు గుర్తుపై ఓటేసి తాటిపల్లి శ్రీవాణి సుభాష్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అభ్యర్థి తాటి పెల్లి శ్రీవాణి- సుభాష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిట్టుమల్ల శ్రీనివాస్, చిదుర సురేష్, రామిడి శ్రీధర్, నగునూరి రాజేందర్, ఏవీ మల్లికార్జున, పెద్ది విద్యాసాగర్, పడకంటి శ్రీనివాస్,రామకృష్ణ, బొల్లం శ్రీనివాస్ డివిజన్ నాయకులు. డివిజన్ వాసులు పాల్గొన్నారు.




## ముదిగొండ మండలానికి గర్వకారణం

### ప్రతిభావంతుడైన యువకుడు ఉసికల గోపికి కళాశాల ప్రశంసలు

ముదిగొండ ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం కేంద్రానికి చెందిన యువకుడు ఉసికల గోపి తన ప్రతిభతో గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. 2023 విద్యా సంవత్సరంలో ముదిగొండ గ్రామం యొక్క విశేషాలు, చరిత్ర మరియు సామాజిక అంశాలపై గోపి రూపొందించిన ప్రత్యేక ప్రాజెక్ట్‌ను గుర్తించిన ఖమ్మంలోని ప్రముఖ ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్ (గా= ఁ దీ+బీ=) ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల యాజమాన్యం ఆయనను ప్రత్యేకంగా అభినందించింది. గోపి చేసిన పరిశోధనాత్మక ప్రాజెక్ట్ పనికి గుర్తింపుగా కళాశాల యాజమాన్యం ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేసి, గౌరవ సూచికంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి, స్వగ్రామంపై మక్కువతో సమాచారాన్ని సేకరించి ప్రాజెక్ట్ చేయడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉసికల గోపి మాట్లాడుతూ.. తన ఊరి గురించి ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్ట్ చేపట్టానని తెలిపారు. రానున్న రోజుల్లో ఒక మంచి రచయితగా గుర్తింపు తెచ్చుకోవడమే తన జీవిత ఆశయమని, సమాజంలోని సమస్యలపై మరియు గ్రామీణ నేపథ్యంపై రచనలు చేస్తానని తన కలని వెల్లడించారు. గోపి సాధించిన ఈ విజయం పట్ల ముదిగొండ గ్రామస్తులు, మిత్రులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో అతను మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## కేసీఆర్ పై రాజకీయ వేధింపులు నశించాలి

### మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులను నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణం ఆదివారం గులాబీమయమైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు పట్టణ నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి, బస్ స్టాండ్ సమీపం లో ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేవలం కక్షపూరిత రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్ పై కుట్రలు చేయడం మానుకోవాలని,ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రతిపక్ష నేతలను వేధించడమే ధ్యేయంగా పెట్టుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. కేసీఆర్ పై జరుగుతున్న ప్రతి దాడిని బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు తిప్పన విజయ సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, కట్టా మల్లేష్ గౌడ్ రాంబో శ్రీనివాసరెడ్డి, నాగార్జున చారి ఎండి షోయబ్,నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,పాలుట్ల బాబయ్య పేరాల కృపాకర్ రావు అలుగుబెల్లి గోవిందరెడ్డి, నకిరేకంటి రాబర్ట్, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చిట్టిబాబు నాయక్ చౌగాని బిక్షం గౌడ్ అలుగుబెల్లి నాగరాజు పెరుమాళ్ళ ధనమ్మ చిత్రం ఉమ లు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

### అక్కా చెల్లెలు అన్నదమ్ములు తనను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని

### 13వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేశ యాదవ్



నర్సాపూర్ (వాయిస్ టుడే ) : రానున్న 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే 13వ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ అన్నారు ఆదివారం నాడు 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బుచ్చేసి యాదవ్ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతోగడపగడపకు తిరుగుతూ ప్రతి ఓటర్ల కలుసుకొని బిజెపి పార్టీ 11 తారీఖు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని 13వ వార్డు ప్రజలకు సూచించారు వార్డులో ప్రతి వీధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ప్రతి కుటుంబానికి సాధ్యమైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు 13వ వార్డు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తానని ఆయన తెలిపారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహాయంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 13 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ తెలిపారు.

## 15వ వార్డు ఓటర్ మహాసేనులు అక్క చెల్లెలు అన్నదమ్ములు ఆశీర్వదించండి

### 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్




సంగారెడ్డి (వాయిస్ టుడే ): మున్సిపల్ ఎన్నికలలో అక్క చెల్లెలు అన్నదమ్ములు 15వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే 15వ వార్డు ప్రజలకు అండగా ఉండి వార్డును అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు ఎన్నికల ముందు లేనిపోని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన తెలిపారు స్థానిక మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో సహాయ సహకారాలతో 15వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్ తెలిపారు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని 15వ వార్డు అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములు ప్రజలను కోరారు.



## సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

- గోడపత్రికను ఆవిష్కరించిన మహామండలేశ్వర్
- ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు.. ఉత్సవ కమిటీ

రుద్రంగి/ఎలగందుల ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే) : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణంలో ఈ నెల 15న నిర్వహించనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలు, శోభాయాత్రకు సంబంధించిన గోడపత్రికను జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆశ్రమ ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బోధనలు యువత అనుసరించాలని, సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. జయంతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ శ్రీ నందిని శ్రీ గిరి మాత, జహీరాబాద్ కోర్టు పీపీ సుభాష్ రాథోడ్, సేవాలాల్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రాథోడ్, డాక్టర్ సుభాష్ జాదవ్, కోశాధికారి నరేష్ చవాన్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఆమ్ ఆద్మీ పార్టీ

### అభ్యర్థులకు బీ-ఫామ్స్ అందజేసిన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 1: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎన్నికల ప్రచార పర్వంలో కీలక అడుగు వేసింది. నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేయబోయే పార్టీ అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫామ్స్ అందజేయడం జరిగింది.

ప్రధాన వివరాలు: బీ-ఫామ్స్ పంపిణీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, అభ్యర్థులకు పార్టీ తరఫున బీ-ఫామ్స్ అందజేశారు. అనంతరం ఈ ఫామ్స్‌ను ఎన్నికల అధికారులకు అధికారికంగా సమర్పించారు.

నాయకత్వ ఉనికి: ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా జనరల్ సెక్రటరీ సిహెచ్ వినోద్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, మరియు జిల్లా ట్రెజరర్ (కోశాధికారి) అబ్దుల్ సాదిక్ పాల్గొన్నారు.

పార్టీ నినాదం: ఢిల్లీ మరియు పంజాబ్ తరహాలో నిర్మల్ మున్సిపాలిటీలో కూడా విద్య, వైద్యం మరియు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులను, అభ్యర్థులను రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి

### నర్సాపూర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో.

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని నరసాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం నాడు నరసాపూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నర్సాపూర్ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేనిపోని కేసులు కల్పిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఆరోపించారు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు ఎన్నికల ముందు ఆర్ గ్యారంటీలు ఇచ్చి ఏ ఒక్క ఆమె నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు రాబోయే 2028 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపి నాయకులు మన్సూర్ బిక్షపతి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా విక్రయం

### - రైతులు ఆధార్, పట్టాదార్ పాస్బుక్ నంబర్ తప్పనిసరి

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి. జిల్లా వాయిస్ టుడే రైతులకుసౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా నేటి నుంచి యూరియాను కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని రైతులు ఫర్టిలైజర్ యాప్‌ను ఉపయోగించి అవసరమైన యూరియాను సులభంగా, పారదర్శకంగా కొనుగోలు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ఎరువుల సరఫరాలో స్పష్టత, సమయపాలనతో పాటు మధ్యవర్తుల పాత్రను తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఫర్టిలైజర్ యాప్‌తో అనుసంధానమై ఉన్నారని, రైతులు తమ ఆధార్ నంబర్‌తో పాటు రైతు వివరాలను నమోదు చేసి యాప్‌లో లాగిన్ అయి ఎరువులు కొనుగోలు చేయవచ్చని వివరించారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగంపై రైతులకు సహాయం అందించేందుకు ప్రతి యూరియా డీలర్ వద్ద వ్యవసాయ విస్తరణాధికారులు వలంటీర్లుగా అందుబాటులో ఉంటారని తెలిపారు. దీనివల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాప్‌ను ఉపయోగించగలరని చెప్పారు.రేపటినుంచి యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ నంబర్‌తో పాటు పట్టాదార్ పాస్ బుక్ నంబర్ తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కోరారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిపై గులాబీ గర్జన



మాడుగులపల్లి, ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే): రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న కక్షపూరిత రాజకీయ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు 'గులాబీ గర్జన'కు పిలుపునిచ్చాయి. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సీట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆదివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) నోటీసులు జారీ చేశారని, ఇది ప్రజలు చూస్తూ ఊరుకునే అంశం కాదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిన కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అనుసరిస్తున్న దమనకాండను బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. వెంటనే సీట్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, నిమ్మల నవీన్ రెడ్డి, పోకల రాజు,రాయరాపు వెంకన్న, నకిరేకంటి రాబర్ట్, ఖాసీమ్, నన్నెబోయిన రమేష్, మారుతి వెంకట్ రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, మల్లేపల్లి వెంకన్న, బొబ్బలి శ్రీను, పుల్లెంల ఏడుకొండలు, పోలగాని కృష్ణయ్య, అలుగుబెల్లి గోవిందరెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి దామోదర్ రెడ్డి దాసరి నాగరాజు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది

### – బీజేపీ జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి–01 వాయిస్ టుడే : తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండలం నారాయణరావు పల్లి గ్రామ శివాజీసేన యూత్ క్లబ్ సభ్యులు నరేంద్రమోది సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో డెబ్బై మంది యువకులకు సంజీవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన రెండు వేల ఇరవై తొమ్మిది ఎన్నికలలో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల నగేష్, పురాణం వినోద్, తూరపాటి అంజి, కోళ్ల తిరుపతి, పోతుగంటి నారాయణ, కళ్లెం రాజు, గంధం కుమార్, గంధం జగన్ లతోపాటు ఉపసర్పంచ్ బీజేవైఎం జిల్లా నాయకులు పొన్నం మనికాంత్,వార్డు సభ్యులు గుర్రం రమేష్, గుర్రం ప్రభాకర్, చెల్కల శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, శివసాయి, సందీప్ పాల్గొన్నారు.



## సామాజిక ఐక్యతకు నిదర్శనంగా మడివాల మాచదేవుని జయంతి

ఝరాసంగంఫిబ్రవరి 01 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రంలో మడివాల మాచదేవుని జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.కేతకి రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాచదేవుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేతకి రజక సంఘం మండల అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ, మడివాల మాచదేవుని జీవితం సామాజిక సేవకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. దత్తు, సి. హెచ్. నర్సింలు, సుధాకర్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, సి. హెచ్. రాజకుమార్, ఈశ్వరయ్య పాటిల్, రాములు, సి. హెచ్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ 15 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పెందోట కృష్ణవేణి భూశంకరాచారి



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘం ఎన్నికల్లో భాగంగా 15వ వార్డులో పెద్దోట కృష్ణవేణి భూశంకరాచారి ప్రచారంలో భాగంగా కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ అన్న ఆశీర్వాదంతో పెందోట కృష్ణవేణి భూశంకర్ చారి దంపతులు 15 వార్డులో విస్తృత స్థాయిలో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూనరు వార్డు ప్రజలు ఆశీర్వదించి వారి యొక్క అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కేంద్రమంత్రి చొరవతో వందల కోట్ల నిధులతో రోడ్లు మరియు అత్యధిక వైద్య పరికరాలు మరియు ట్రామా సెంటర్ ద్వారా ఎమర్జెన్సీ దూర ప్రాంతాలకు హాస్పిటల్స్ వెళ్ళనవసరం లేకుండా ట్రామా కేంద్ర మంత్రివర్యులు ఏర్పాటు చేస్తున్నారు వ్యక్తులు ముఖ్యం కాదు... వ్యవస్థే శాశ్వతం! ఇదే బిజెపి నమ్మిన సిద్ధాంతం. భారతీయ జనతా పార్టీకి మాత్రం అదొక పవిత్రమైన ప్రజా సేవకుడు కుడి బాధ్యత విశ్వగురు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చూపిన బాటలో. పదవుల కంటే విలువలే గొప్పని, స్వార్థం కంటే దేశమే మిన్న అని నమ్మే ఏకైక పార్టీ బిజెపి.ఒక కార్యకర్తగా పుట్టి, దేశ సేవకుడిగా ఎదిగే అవకాశం ఒక్క బిజెపిలోనే సాధ్యం అవుతుంది.





# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

### శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ

నిజామాబాద్, ఫిబ్రవరి 01 : విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య(24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృథా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



## నిరంతర అభివృద్ధే మా సంకల్పం -- మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం!

### పదిహేను వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల ప్రకటన

### – ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి–01 వాయిస్ టుడే: మున్సిపల్ అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్వప్న కాలనీలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో ఇరవై కోట్లతో అభివృద్ధి చేశామని పదిహేను కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల యాభై లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు ఏడు కోట్ల యాభై లక్షల తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు రెండు వందల ఇరవై కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డ్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే ప్రకటించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈర్ల స్వరూప రెండవ వార్డు గాజుల రాజమల్లు మూడవ వార్డు మహమ్మద్ నిషాద్ నాలుగవ వార్డు బిరుదు రాధాకృష్ణ ఐదవ వార్డు గరిగే శోభారాణి ఆరవ వార్డు బాకం సాయికిరణ్ ఏడవ వార్డు వరప్రదీప్ తొమ్మిదవ వార్డు తోర్రికొండ ప్రభాకర్ పదవ వార్డు అంతటి పుష్పలత పదంకొండవ వార్డు కల్వల అంజలి, పన్నెండవ వార్డు దున్నపోతుల లలిత పదమూడవ వార్డు సిద్ధ తిరుపతి, పద్నాలుగవ వార్డు వేగోళం పద్మ పదిహేనవ వార్డు గాదాసు మంజులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్, ఐల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ, అంతటి పుష్పలత, దుగ్యాల సంతోష్ రావు, పెగడ పరుష రాములు,వేగోళం అబ్బయ్య గౌడ్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ఝరాసంగం ఫిబ్రవరి 01 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన తుమ్మనపల్లి గ్రామము నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ షేక్ నాజియా అంజుమ్, షేక్ సోహెల్ హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు శశివర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఆశీర్వాదాలు కోరుకున్నారు.

## మున్సిపల్ చేన్నబోయిన అనూష విద్యాసాగర్ 1వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

### 1వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన



హుస్నాబాద్, వాయిస్ టుడే ఫిబ్రవరి 2 : రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దీంతో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతుంది మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది అయితే ఈసారి మున్సిపల్ పరిధిలోని 1వార్డులో లో చేన్నబోయిన అనూష విద్యాసాగర్ పోటీ చేస్తున్నారుమున్సిపల్ రాజకీయాల్లో అనూష విద్యాసాగర్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో అనూష విద్యాసాగర్ కుమంచి పేరు ఆదరణ ఉంది చాలా సంవత్సరాల నుండి యూత్ కాంగ్రెస్లో పట్టణ సమస్యలపై అనుభవం ఉంది సమస్యలపై అవగాహన ఉంది వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది అనూష విద్యాసాగర్ కిఅన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అనూష విద్యాసాగర్ ను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను సదా కోరుతున్నారు.



## బేడ బుడగ జంగం ఏకగ్రీవంగా ఎన్నిక

మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే): (జడ్చర్ల )నవాబు పేట్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నవాబు పేట్ మండలంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ప్రధాన యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా వానరాశి సారంగి వానరాశి సత్యనారాయణ, మండల యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా వానరాశి శ్రీహరి, వానరాశి ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఎదగాలంటే ఐక్యమత్యం చాలా అవసరం కావున బేడ బుడగ జంగాలందరూ కూడా ఐకమత్యంతో అభివృద్ధి వైపుగా సాగాలని పిలుపునిచ్చారు. ప్రధాన కమిటీ ఉపాధ్యక్షులుగా వానరాశి బంగారయ్య, శేఖర్ కోశాధికారి రవి ,సహాయ కార్యదర్శి కప్పెర శేఖర్, సాంస్కృతిక కార్యదర్శి గా మిరియాల ఆంజనేయులు ఎన్నుకోబడ్డారు. యువజన సంఘం ఉపాధ్యక్షులుగా వానరాశి సైదులు, , రాజు,కోశాధికారిగా గౌరేష్, ప్రచార కార్యదర్శిగా ,బాలరాజు ,అశోక్ సాంస్కృతిక కార్యదర్శిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడమంచి చెన్నయ్య, రాజపూర్ మండల అధ్యక్షులు కలమంచి కృష్ణ, బాలానగర్ మండల అధ్యక్షులు జంగయ్య, చౌడపురం అధ్యక్షులు మండల అధ్యక్షులు తూర్పాటి యాదయ్య, చౌదరి గూడెం అధ్యక్షులు మిరియాల సైదులు మరియు యువకులు పాల్గొన్నారు.